# ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను పాటించాలి బాధ్యతాయుతంగా డ్రైవ్ చేయాలి

**సి పి సుధీర్ బాబు ఐ పి ఎస్**

**రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనరేట్**



**ఉప్పల్, జనవరి 29 (సూర్య ఉదయం) :** జాతీయ రహదారి భద్రతా నెలను పురస్కరించుకొని, రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా "రోడ్ సేఫ్టీ మంత్ - 2025" కార్యక్రమాన్ని నిర్వహించింది. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐ పి ఎస్ ఆధ్వర్యంలో ఏస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో 1200 మందికి పైగా విద్యార్థులు, బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్ డ్రైవర్లు పాల్గొన్నారు.

**అధికారుల సూచనలు - బాధ్యతతో డ్రైవింగ్ అవసరం**

ఈ కార్యక్రమానికి రహదారి భద్రతా డి సి పి కె మనోహర్ ,




ట్రాఫిక్-1 డి సి పి ఎస్ మల్లారెడ్డి, ట్రాఫిక్-2 డి సి పి వి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై, రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రత ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు భావోద్వేగంగా తమ అనుభవాలను పంచుకుంటూ, ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**"ట్రాఫిక్ వారియర్స్"గా మారండి - సి పి సుధీర్ బాబు**

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, డ్రైవర్లు మరియు విద్యార్థులు రహదారి భద్రతలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో పోలీసులకు సహాయపడేలా "ట్రాఫిక్ వారియర్స్" గా మారాలని పిలుపునిచ్చారు. ప్రజలు రోడ్డుపై నడిచే, సైకిల్ తొక్కే ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని



సూచించారు.

**సమాజం కోసం నిరంతర అవగాహన కార్యక్రమాలు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా రహదారి భద్రతా నిబంధనలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. రహదారులను మరింత సురక్షితంగా మార్చేందుకు అందరూ కలిసి పనిచేయాలని కమిషనర్ అన్నారు. ఏస్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ బృందం అందించిన మద్దతును ప్రశంసిస్తూ, ట్రాఫిక్ మార్షల్స్ సేవలను గుర్తించి వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి ముత్యాల, రహదారి భద్రతా కోఆర్డినేటర్లు ఎం ఆర్ రాజేష్, జగన్ యాదవ్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు సూర్యనారాయణ, ట్రాఫిక్ సి ఐ జోసెఫ్, ప్రదీప్, ట్రాఫిక్ ఎ సి పీలు, ఘట్‌కేసర్ ఎస్ హెచ్ ఓ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. అదనంగా, అర్చనా, ఇన్‌స్పెక్టర్ భిక్షపతి ముఖ్య భూమిక పోషించారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు

నవతెలంగాణ-ఘట్కేసర్



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అంకుషాపూర్‌లోని ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలలో రాచకొండ సీపీ సుధీర్ బాబు నేతృత్వంలో రాచకొండ భద్రతా మండలి సహకారంతో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల, సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్ చెందిన డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. వేగాన్ని తగ్గించి సీట్ బెల్టు, హెల్మెట్ ధరించాలన్నారు. దీంతో ప్రమాదాలు జరిగినా ప్రాణనష్టం ఉండదన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించటం వల్ల వాహనాలు నడిపే వారు, రోడ్డు పై వెళ్లే వారు క్షేమంగా ఉంటారన్నారు. ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ ట్రాఫిక్ యోధులుగా మారాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. సామూహిక ప్రయత్నం అందరికీ సురక్షితమని చెప్పారు. ట్రాఫిక్ మార్షల్స్ స్వచ్ఛంద సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలలో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులతో మాట్లాడించారు. డీసీపీలు కే.మనోహర్, మల్లారెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రమాద నివారణలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కోఆర్డినేటర్ ఎంఎస్ సావిత్రి ముధయాలా, రోడ్ సేఫ్టీ కోఆర్డినేటర్ ఎంఆర్. రాజేష్, జగన్ యాదవ్, సూర్య నారాయణ, మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్లు పరశురాం, రాజువర్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## అవగాహన సదస్సులో రాచకొండ సీపీ సుధీర్‌బాబు





రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, డ్రైవర్లు, పోలీసులు, మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

ఘట్‌కేసర్, జనవరి 29: ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి అంకుషాపూర్‌లోని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు నేతృత్వంలో రాచకొండ భద్రతా మండలి సహకారంతో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రోడ్డు భద్రత అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలతోపాటు విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, బస్సు డ్రైవర్లు, ఆటోడ్రైవర్లు, శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్ చెందిన డ్రైవర్లు రోడ్డు భద్రతా శిక్షణ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. విద్యార్థులు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. వేగానికి సంబంధించిన ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించడానికి సమర్థవంతమైన వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాన్నారు. సీట్ బెల్టు, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణనష్టం ఉండదన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వల్ల వాహనాలు నడిపే వారు, రోడ్డుపై వెళ్లే వారు క్షేమంగా ఉంటారని చెప్పారు. ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ ట్రాఫిక్ యోధులుగా ప్రతి ఒక్కరూ మారాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ మార్షల్స్ యొక్క స్వచ్ఛంద సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులతో మాట్లాడించారు. డీసీపీలు కె.మనోహర్, మల్లారెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రమాద నివారణపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో చీఫ్ కోఆర్డినేటర్ ఎంఎస్. సావిత్రి ముథయాలా, రోడ్ సేఫ్టీ కోఆర్డినేటర్ ఎం.ఆర్.రాజేశ్, జగన్ యాదవ్, సూర్యనారాయణ, మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్లు పరశురాం, రాజు వర్మ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే

# రోడ్డు ప్రమాదాల నివారణ

## ప్రయాణంలో ప్రియమైన వారిని గుర్తుంచుకోవాలి

- విద్యార్థులు ట్రాఫిక్ యోధులుగా మారాలి
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు



మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు



డ్రైవర్లు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీపీ

ఘట్‌కేసర్: సమష్టి కృషితోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు.బుధవారం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌సీ) సహకారంతో 'రోడ్ సేఫ్టీ మాసం -2025''ను పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా, అంకుషాపూర్ ఏసీఈ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సీపీ మాట్లాడుతూ డ్రైవర్లు, విద్యార్థులు రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషించాలన్నారు. పోలీసులకు సహకరిస్తూ ''ట్రాఫిక్ యోధులు''గా మారాలని విద్యార్థులకు సూచించారు. డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. లారీలు, ఆటోల కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయా ఘటనల్లో కుటుంబ పెద్దలు, యువకులే మృత్యువాత పడుతున్నారన్నారు. డ్రైవర్ల సహకారం లేనిదే ప్రమాదాలు నివారించలేమన్నారు. డ్రగ్స్, మద్యం మత్తు, సీటు బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దని, ఇతరుల ప్రాణాలు హరించొద్దన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనం నడపాలని, ఆ సమయంలో కుటుంబ సభ్యులు, ప్రియమైన వారిని గుర్తుంచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆస్పత్రికి తీసుకెళ్లిన వారికి, సమాచారం ఇచ్చిన వారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పోస్టర్‌ను ఆవిష్కరించి డ్రైవర్లు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రమాదాల్లో మరణించిన బాధిత కుటుంబ సభ్యులతో వేదికపై మాట్లాడించారు. కార్యక్రమంలో డీసీపీలు మనోహర్, మల్లారెడ్డి, శ్రీనివాసులు, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి ముత్యాలు, కోఆర్డినేటర్లు రాజేశ్ జగన్‌యాదవ్, సూర్యనారాయణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లు జోసఫ్, ప్రదీప్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్ పరుశురాం, అర్చన, కళాశాల ప్రిన్సిపల్ బీఎల్ రాజు, కోఆర్డినేటర్ విజయ్‌కుమార్, ఏసీఈ, విజ్ఞాన్ ఉమెన్స్ ఇంజినీరింగ్, సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, బస్, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బాధ్యతగా వాహనాలు నడపాలి : సీపీ

- డ్రైవర్లకు, విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై అవగాహన

**హైదరాబాద్ సిటీ, జనవరి 29(ఆంధ్రజ్యోతి):** బస్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు బాధ్యతగా వాహనాలు నడపాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు కోరారు. ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజ్‌లో బుధవారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు సేఫ్టీ మంత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు నిబంధనలు పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు సేఫ్టీపై అవగాహన పెంచుకోవడంతోపాటు విద్యార్థులు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులతో కలిసి పనిచేయాలన్నారు. వాహనం నడిపే సమయంలో, రోడ్డుపై నడుస్తున్న సమయంలో నిబంధనలు పాటించి అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ డీసీపీ కె మనోహర్, ట్రాఫిక్ డీసీపీలు ఎస్ మల్లారెడ్డి, వి శ్రీనివాసులు, ఆర్‌కేఎస్‌సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి ముత్యాల, రోడ్ సేఫ్టీ కోఆర్డినేటర్ ఆర్ రాజేష్, జగన్, సత్యనారాయణతోపాటు ఏసీఈ ఇంజనీరింగ్, విజ్ఞాన్ మహిళా కళాశాల, సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతోపాటు కాలేజ్ బస్సు డ్రైవర్లు, శ్రీనివాస టూర్స్‌కు చెందిన బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై దృష్టిపెట్టాలి

**కొత్తపేట :** చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై దృష్టిపెట్టాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఎల్బీనగర్ ట్రాఫిక్ కాంప్లెక్స్‌లోని రాచకొండ పిల్లల ట్రాఫిక్ ట్రెయినింగ్ పార్క్ లెక్చర్ హాల్‌లో మన్సూరాబాద్ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు.



రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమంలో సీపీ సుధీర్‌బాబు తదితరులు

ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతపై విద్యార్థులు వ్యాసాలు రాశారు. ఎస్ఐ నర్సింహారావు, హెచ్‌జీ రవి, సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

**హయత్‌నగర్ :** హయత్‌నగర్ ఆర్టీసీ డిపో- 1, 2 ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని డిపోలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుచరితలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు సమయస్ఫూర్తితో బస్సులను నడిపి మార్గదర్శకులుగా మారాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సహాయ రీజినల్ మేనేజర్లు బాబునాయక్, జగన్, సుచరిత, ట్రాఫిక్ ఏసీపీ శ్రీశైలం, లాఅండ్ ఆర్డర్ సీఐ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాస్, సహాయ మేనేజర్లు విజయకుమారి, రమాదేవి, సత్తయ్య, నరేష్ పాల్గొన్నారు.

# భద్రత మన చేతుల్లోనే ఉంది..:సీపీ

ఘట్‌కేసర్,న్యూస్‌టుడే: సమాజం, కుటుంబ భద్రత మన చేతుల్లోనే ఉందని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపొద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసం-2025 రాచకొండ భద్రతా మండలి నేతృత్వంలో బుధవారం ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌లోని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఇందులో సీపీ మాట్లాడుతూ.. పరిమితికి మించి ప్రయాణికులతో వాహనం నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ద్విచక్రవాహనాదారులు శిరస్త్రాణం, సిట్ బెల్ట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించినట్లయితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత డీసీపీ కె.మనోహర్, ట్రాఫిక్ డీసీపీలు ఎస్.మల్లారెడ్డి, వి.శ్రీనివాసులు, ఎన్.వెంకటరమణ, మల్కాజిగిరి ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిని వెలిగిస్తున్న సీపీ సుధీర్‌బాబు, ఇతరులు